

ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకం ఆన్లైన్ పని పరిశీలన జిల్లా సీఈవో శోభారాణి

ఆలేరు నవంబర్ 20 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయగూడెం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకం ఆన్లైన్ పనిని జిల్లా సీఈవో శోభారాణి శుక్రవారం పరిశీలించారు.

వివరాలు 2లో



శనివారం 21 నవంబర్ 2026 పేజీలు:19

పరిశ్రమ ఏర్పాటుకు 'సై' అన్న స్థానికులు







- ఉద్యోగాలు, ఉపాధి లో స్థానికులకే అవకాశం కల్పించాలని డిమాండ్
- ప్రశాంతంగా ముగిసిన సోహం ఇథనాల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ
- సి ఎస్ ఆర్ నిధిలిచ్చి గ్రామాల అభివృద్ధికి, ఎత్తిపోతల నిర్మాణానికి సహకరించాలి
- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

02

వెంపటిలో కత్తులతో పొడిచి యువకుడి దారుణ హత్య



తుంగతుర్తి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో శుక్రవారం దారుణ హత్య ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన చామకూరి మహేష్ (25) ఉదయం తన వ్యవసాయ పొలానికి ట్రాక్టర్ తో పొలం దున్నడానికి వెళ్తుండగా గుర్తుతెలియని దుండగులు కత్తులతో విచక్షణారహితంగా పొడిచి హత్య చేశారు. మృతుడికి భార్య ఉన్నట్లు తెలిసింది. యువకుడి హత్యతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళన వాతావరణం నెలకొంది.సమాచారం అందుకున్న ఎస్ఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు.హత్య విషయాన్ని పోలీసులు పలుకోనాల్లో దర్యాప్తు చేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురి అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు విశ్వసినీయ సమాచారం. సంఘటన స్థలాన్ని డిఎస్పి ప్రసన్నకుమార్ పరిశీలించి గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





శాలిగౌరారంలో నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ

- ఎల్ఎనినో ప్రభావంపై సమీక్షఅర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

శాలిగౌరారం/ నల్గొండ జిల్లా ప్రతినిధి :నవంబర్ 20 (ప్రజా జ్యోతి)

శాలిగౌరారం: మండల కేంద్రం శాలిగౌరారంలో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో, అలాగే ఎల్ఎనినో ప్రభావంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు.

– వివరాలు 2లో



పరిశ్రమ ఏర్పాటుకు 'సై' అన్న స్థానికులు

మొదటిపేజీ తరువాయి

దామరచర్ల, నవంబర్ 20,(ప్రజాజ్యోతి):

దామరచర్ల మండలంలోని వీర్లపాలెం శివారులో 108 ఎకరాలలో సుమారు 750 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సోహం ఆగ్రో ఇండస్ట్రీస్ ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు కోసం శుక్రవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. పరిశ్రమ ఏర్పాటుకు అందరూ ముక్తకంఠంతో సమ్మతి తెలిపారు. రోజుకు 600 కిలోలీటర్ల ఇథనాల్, అదనపు న్యూట్రల్ ఆల్కహాల్, ఉత్పత్తి సామర్థ్యంతోపాటు, 15 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన సోహం ఆగ్రోస్ ఇండస్ట్రీస్ పేరిట ఏర్పాటు చేయనున్న పరిశ్రమ కోసం వీర్లపాలెం, ముదిమాణిక్యం శివారులలోని 108.82 ఎకరాలను గతంలోని రైతుల నుండి కొనుగోలు చేశారు. ప్రభుత్వ అనుమతుల కోసం ముందుగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా పిసిబి ఇ ఇ వెంకన్న, మిర్యాలగూడ ఆర్డివో ఎస్. రమణారెడ్డి ల అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీర్లపాలెంతో పాటు ముదిమాణిక్యం, తాళ్ళ వీరప్పగూడెం, పరిసర గ్రామాల ప్రజలతోపాటు, పర్యావరణ వేత్తలు, సామాజికవేత్తలు ఎన్జీవోలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముందుగా వీర్లపాలెం గ్రామానికి చెందిన స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు నాయకులు మాట్లాడారు. ముఖ్యంగా డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, లింగిరెడ్డి హనిమిరెడ్డి, మాజీ సర్పంచ్ కొట్యా నాయక్, ప్రస్తుత సర్పంచ్ శ్రావణి నాగనాయక్, ఉపసర్పంచ్ చిట్యాల రజిని శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ గతంలో అనేక పరిశ్రమల ఏర్పాటు సందర్భంగా చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలలో మొండి చేయి చూపారని, గ్రామాల అభివృద్ధిని విస్మరించారని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. పరిశ్రమ ఏర్పాటుకు తాము వ్యతిరేకులం కాదని, కానీ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు ఎక్కువ శాతం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయించి తోడ్పాటు అందించాలని కోరారు. వ్యవసాయం పశుపోషణ పై ఆధారపడిన గ్రామాల్లో పరిశ్రమ ఏర్పాటుతో ఉపాధి కోల్పోయే అవకాశం ఉన్నందున, పరిశ్రమలోనే ప్రతి ఇంటికో ఉద్యోగం ఉపాధి కల్పించాలని కోరారు. నిరుద్యోగ యువత కూడా మండలంలో ఎక్కువ ఉన్నందున స్థానిక యువతకే ఉద్యోగాలలో అవకాశం కల్పించాలని కోరారు. సరైన స్కిల్స్ లేవని ఉద్యోగ నియామకాలలో మొండి చేయి చూపకుండా కంపెనీ యాజమాన్యమే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరారు. కాలుష్యం పెరగకుండా అధునాతన టెక్నాలజీ ఉపయోగించి పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరారు.

లిఫ్ట్ ఏర్పాటు కు సహకరించాలి -ఎమ్మెల్సీ శంకర్ నాయక్

కృష్ణానది నుండి వేల ఎకరాలకు నీరు పారించేందుకు గతంలో ఏర్పాటుచేసి వీర్లపాలెం ఎత్తిపోతల పథకం కు సంబంధించిన పైప్ లైన్ ప్రతిపాదిత ఈథనాల్ పరిశ్రమ సేకరించిన భూముల గుండా వెళ్తుందని, దానికి పరిశ్రమ యాజమాన్యం అడ్డు చెప్పకుండా, లిఫ్ట్ నిర్మాణం పూర్తి అయ్యేందుకు సహకరించాలని కోరారు.

సిఎస్ఆర్ ఫండ్స్ తో గ్రామాల అభివృద్ధి చేపట్టాలి -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ :-

సిఎస్ఆర్ నిధులతో పరిశ్రమ పరిసర గ్రామాలను అభివృద్ధి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పరిశ్రమ యజమాన్యానికి సూచించారు. ఇక్కడి వనరులను వినియోగించుకోవడంతోపాటు, పెద్ద మనసుతో రైతులు తమ జీవనోపాధికి అవసరమైన భూములను అప్పగించారని, అలాంటి ప్రజలకు మంచి చేసేందుకు యాజమాన్యాలు కృషి చేయాలన్నారు. గతంలో అనేక పరిశ్రమ ఏర్పాటు సందర్భంగా ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి నెరవేర్చలేదని అదే భయంతో కొత్తగా వచ్చే పరిశ్రమలకు ప్రజలు అడ్డు చెప్పుతున్నారని ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలన్నారు. స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఎక్కువ కల్పించేలా రాతపూర్వక హామీ ఇవ్వాలన్నారు.



పరిశ్రమ పై ప్రజలకున్న అనుమానాలను తొలగించాలని, కాలుష్యనియంత్రణ కోసం చేపట్టే అంశాలను ప్రజలకు బహిర్గతం చేస్తూ అవగాహన కల్పించాలని కోరారు.

భారీ బందోబస్తు ఏర్పాటు :-

ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ ఎత్తున పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.డిఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలోసుమారు 400 మంది వివిధ స్థాయి పోలీసు అధికారులు, సిబ్బంది భద్రత ఏర్పాట్లు నిర్వహించారు. పలువురు ఎన్జీవోలు, సామాజిక పర్యావరణ వేత్తలు సైతం పరిశ్రమ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేయడంతో పాటు, అనుసరించాల్సిన విధివిధానాలను యజమాన్యానికి తెలిపారు. చివరలో తమకు అవకాశం కల్పించడం లేదంటూ కొంతమంది ఎన్జీవోలు పర్యావరణవేత్తలు, పలు రాజకీయ పార్టీల నాయకులు తమకు అవకాశం కల్పించకుండా అర్ధాంతరంగా కార్యక్రమం ముగించారంటు పై ఆందోళన వ్యక్తం చేశారు. మాట్లాడటానికి అవకాశం లేని వారు రాతపూర్వకంగా తమ అభిప్రాయాలను వెల్లడించాలని ఆర్డీవో రమణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పలు సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ

మొదటిపేజీ తరువాయి

అదేవిధంగా ఎల్నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో తలెత్తే నీటి ఎద్దడి, వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, ఎల్నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే పరిస్థితులపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం నూతన చేయూత పింఛన్లకు అర్హత సాధించిన లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను ఎంపీ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తదితరుల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి , శాలిగౌరారం మండల ప్రత్యేక అధికారి రమాదేవి , ఎంపీడీవో రమేష్ , తహసీల్దార్ మాధవరావు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకం ఆన్లైన్ పని పరిశీలన

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం పనిలో నమోదు చేసుకోవాలని ఉపాధి కూలీలకు సూచనలు ఇచ్చారు. అనంతరం పనిలో భాగంగా ఫారం పండు పనిని పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ ,ఎం పి ఓ అనురాధ దేవి , ఏపీవో అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



వెంపటి లో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం ఘనంగా ప్రారంభం!

తుంగతుర్తి, నవంబర్ 20,(ప్రజా జ్యోతి):



తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామపంచాయతీ లో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా కార్యక్రమాన్ని తహసిల్దార్ దయా నందం, ఎంపీడీవో చలపతి శు క్రవారం గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్యతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి కుటుంబానికి రూ.5లక్షల జీవిత భీమా భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య లక్ష్యమని తెలిపారు.భీమా ప్రయోజనాలు, నమోదు విధానం, అవసరమైన పత్రాల గురించి అధికారులు వివరంగా వివరించారు. కుటుంబానికి అండగా నిలిచే ఈ పథకంలో అర్హులందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య విజ్ఞప్తి చేశారు. ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత లభిస్తుందని, కష్టకాలంలో అండగా నిలుస్తుందని శ్రీ పేర్కొన్నారు. పేదలకు అండగా నిలిచే ఈ పథకం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ సందీపు కుమార్, పంచాయతీ కార్యదర్శి వీరేందర్, జిపిఓ మౌలాన, ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు,అంగన్వాడీ సిబ్బంది, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

గోరింకలపల్లిలో ఇంకుడు గుంతల నిర్మాణానికి భూమిపూజ

- విద్యార్థులకు ఎల్‌నినోపై అవగాహన

నకిరేకల్ / నల్గొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 20; (ప్రజా జ్యోతి)



నకిరేకల్ : గోరింకలపల్లి గ్రామాన్ని గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి సంబంధించి స్థలాలను పరిశీలించి, వ్యక్తిగత ఇంకుడు గుంతలతో పాటు కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటుకు మార్కింగ్ చేశారు. అనంతరం కమ్యూనిటీ ఇంకుడు గుంత నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ ఎల్లయ్యతో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల మట్టాన్ని పెంచడంలో ఇంకుడు గుంతల ప్రాధాన్యతను వివరించారు.అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులు, నీటి సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జల ప్రతిజ్ఞ చేయించి, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి ఎం. ప్రకాష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

31 వ వార్డులో ఘనంగా ఎర్నేని బాబు జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):

స్థానిక 31 వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జి రేవూరు సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, వంగూరి గోపి,కర్రి సుబ్బారావు, పాలూరి సత్యనారాయణ ఉప్పు గండ్ల శ్రీనివాసరావు రేవూరి సత్యం వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





మత్తుపదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి:

సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్

నకిరేకల్/ నల్లగొండ జిల్లా ప్రతినిధి: నవంబర్ 20 (ప్రజా జ్యోతి)



నకిరేకల్: మండల న్యాయ సేవా కమిటీ నకిరేకల్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో మత్తుపదార్థాల దుష్ప్రభావాలు, బాలల హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ కుమారి మంజుల సూర్యవర్ మాట్లాడుతూ.. బాలల రక్షణ కోసం అమలులో ఉన్న వివిధ చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. బాల నేరాలకు సంబంధించిన ప్రత్యేక న్యాయస్థానాలు, పోక్సో చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు, 18 సంవత్సరాల లోపు బాలబాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమనే విషయాలను మోటార్ వాహనాల చట్టం ద్వారా వివరించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేశారు.బాలల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణ సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు అలవాటు పడకుండా ఉండాలని, వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే మత్తుపదార్థాలకు దూరంగా ఉంటూ, మంచి మార్గంలో పయనించాలని సూచించారు.చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా విద్యార్థులు తమను తాము రక్షించుకోవడంతో పాటు ఇతర బాలల భద్రతకు కూడా తోడ్పడగలరని అన్నారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, రక్షణ, గౌరవప్రదమైన జీవితం అందేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నోముల గోవిందరాజులు, బట్టు విజయ్, పాఠశాల ప్రిన్సిపాల్ కాటన్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని ఆర్డీఓ కృష్ణ రెడ్డి తో కలిసి ప్రారంభించిన,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భువనగిరి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి)

భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్య క్రమాన్ని భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి తో కలిసి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే సంకల్పంతో ముఖ్య మంత్రి, రేవంత్ రెడ్డి నాయక త్వంలోని ప్రజా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన వ్యక్తులకు జీవిత బీమా సౌకర్యం కల్పించడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రజా ప్రభుత్వం కేవలం సంక్షేమ పథకాలను ప్రకటించడమే కాకుండా, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని సూచిం చారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ భవనం ద్వారా మహిళా సంఘాలు మరింత బలోపేతం కావడంతో పాటు, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాంపల్లిపీఏసీఎస్ చైర్మన్ పక్కిర్ కొండల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పాలక వర్గం,అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మార్రుర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

నకిరేకల్ / నల్లగొండ జిల్లా ప్రతి నిధి : నవంబర్ 20 (ప్రజా జ్యోతి)

నకిరేకల్: నకిరేకల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) మార్రుర్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం గురించి వివరించి, పథకం యొక్క ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా జలసిరి పనులకు సంబంధించిన వివరాలను కూలీలకు తెలియజేశారు. అనంతరం జలసిరి పనులకు సంబంధించి నిర్వహించిన మార్కింగ్ కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని పనుల పురోగతిని పరిశీలించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.





మేకలు, గొర్రెల పెంపకందారులు ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ కలకోట్ల మల్లేష్

తుంగతుర్తి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):

మేకలు, గొర్రెల పెంపకందారులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకాలు, సారక మందులను సద్వినియోగం చేసుకోవాలని సంగెం గ్రామ సర్పంచ్ కలకోట్ల మల్లేష్ సూచించారు. శుక్రవారం తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం గ్రామంలో మేకలు, గొర్రెలకు ఉచితంగా సారక మందులు పంపిణీ చేసి, టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ.. మేకలు, గొర్రెలకు సకాలంలో టీకాలు వేయించడం, నట్టల నివారణకు సారక మందులు అందించడం ద్వారా వాటిని వివిధ వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. పశుసంపద ఆరోగ్యంగా ఉంటేనే పెంపకందారులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రతి పెంపకందారుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రవి, ఉప సర్పంచ్ నీలమ్మ ముత్తయ్య, వార్డు సభ్యుడు సోమేష్, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాజగోపాల్ రెడ్డిని విమర్శించడం సరికాదు

డీసీసీ అధ్యక్షుడు పున్నకైలాష్ నేతపై నకిరేకల్ కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

- రాజగోపాల్ రెడ్డికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్





నకిరేకల్ /నల్గొండ జిల్లా ప్రతినిధి:నవంబర్ 20 (ప్రజా జ్యోతి)

నకిరేకల్: నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు అడిగిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని విమర్శించడం సరికాదని నకిరేకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అన్నారు. నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత తీరుపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజగోపాల్ రెడ్డి నిధులు అడగడంలో తప్పేముందని వారు ప్రశ్నించారు. కేవలం ప్రచారం కోసమే కోమటిరెడ్డి సోదరులను విమర్శిస్తూ హైలైట్ కావాలనే ఉద్దేశంతో డీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రజల్లోకి వెళితే డీసీసీ అధ్యక్షుడిని కనీసం గుర్తుపట్టే పరిస్థితి కూడా లేదని ఎద్దేవా చేశారు. సేవా గుణం కలిగిన కోమటిరెడ్డి సోదరులను విమర్శించడం సూర్యుడిపై ఉమ్మి వేయడమేనని వ్యాఖ్యానించారు. వెంటనే రాజగోపాల్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికలకు కేవలం పది రోజుల ముందు వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినప్పటికీ, ఆయనకు సభ్యత్వం కల్పించి పార్టీలోకి ఆహ్వానించామని గుర్తుచేశారు. ఆయన గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలంతా భుజాలపై వేసుకొని కష్టపడి పనిచేశారని తెలిపారు. అయితే, ప్రస్తుతం ఎమ్మెల్యేకు పాత కాంగ్రెస్ నాయకులు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పాత కాంగ్రెస్ క్యాడర్‌ను పూర్తిగా పక్కనపెట్టి, తన వెంట తిరిగే వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రశ్నించాల్సిన డీసీసీ అధ్యక్షుడు సైతం ఎమ్మెల్యేకు వంతపాడుతున్నారని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ పార్టీ జెండాను మోసిన తాము ప్రస్తుతం మానసిక క్షోభకు గురవుతున్నామని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తన వైఖరిని మార్చుకోకపోతే గతంలో మాదిరిగానే మళ్లీ ఇంటికి పంపించే పరిస్థితి తీసుకొస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా పాత, కొత్త నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పరిపాలన సాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కట్టంగూరు మండల జడ్పీటీసీ సభ్యుడు సుంకరబోయిన నరసింహతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అకాల మరణం చెందిన కుటుంబానికి బీజేపీ నేతల పరామర్శ

-- 50 కేజీల బియ్యం పంపిణ

శాలిగౌరారం / నల్గొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 20

(ప్రజా జ్యోతి)

శాలిగౌరారం: మండలంలోని పెరక కొండారం గ్రామానికి చెందిన కీర్తిశేషులు యమగాని రామకృష్ణ ఈ నెల 12 న అకాల మరణం చెందడంతో, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. బీజేపీ ఆధ్వర్యంలో కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల ఉపాధ్యక్షులు మేడిపల్లి పాండురంగం, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు వేముల ఆంజనేయులు, బూత్ అధ్యక్షులు భీమనబోయిన సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు బీరం రాంరెడ్డి, సీనియర్ నాయకులు యమగాని వీరేందర్, తాడోజు ఈశ్వరాచారి, పల్స అంజయ్య గౌడ్, దేవరకొండ ఆల్లయ్య, దేవరకొండ రవికుమార్, దేవరకొండ శ్రీనివాస్, పల్స వెంకన్న, చర్లపల్లి చంద్రయ్య, గుండెబోయిన సత్యనారాయణ, పెరుమాండ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, నవంబర్ 20, (ప్రజా జ్యోతి) :

గుడిపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల అంజిరెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, స్థానిక సర్పంచ్ కూన రెడ్డి రాజశేఖర్ రెడ్డి, బొడ్డుపల్లి మహేందర్, ఎర్ర సైదులు, వంశీ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఏడో వార్డులో ఇందిరమ్మ కుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్

ఆలేరు, నవంబర్ 20 (ప్రజా జ్యోతి)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డు గౌడ సంఘంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ల నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. కుటుంబానికి అండగా నిలిచే సంపాదించే వ్యక్తికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినా, ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, చింతకింది సిద్ధులు, దూడల రాజశేఖర్, చింతకింది మల్లేష్, వెంకటేష్, ఏడో వార్డు ప్రజలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు అధిక లాభాలు :మండల వ్యవసాయ అధికారి జనకిరాములు

మల్లేపల్లి, నవంబర్ 20,(ప్రజాజ్యోతి):



సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా వివిధ రకాల పంటలను సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం పొందాలని మండల వ్యవసాయ అధికారి జనకిరాములు సూచించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత, నేల స్వభావం, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని పంటల మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.మొక్కజొన్న, కందులు, పెసలు, మినుములు, శనగలు, చిరుధాన్యాలు, నూనెగింజల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలతో భూసారం పెరగడంతో పాటు నీటి వినియోగం, పెట్టుబడి ఖర్చులు తగ్గి మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు.రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన సాంకేతిక సలహాలు, సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు అధికారుల సూచనలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో పంటలు సాగు చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి జనకిరాములు విజ్ఞప్తి చేశారు.

సీత పెద్దమ్మ మృతి బాధాకరం -- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, నవంబర్ 20,(ప్రజా జ్యోతి) :

పీఏ పల్లి మండలం దుగ్యాల గ్రామానికి చెందిన సీత పెద్దమ్మ మృతి పట్ల దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.శుక్రవారం దుగ్యాల గ్రామంలో సీత పెద్దమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీత పెద్దమ్మ మృతి బాధాకరమని, ఈ విషాద సమయంలో ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, స్థానిక సర్పంచ్ ఆడెపు నగేష్, బొడ్డుపల్లి మహేందర్, రమావత్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



మానవత్వం చాటిన ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు - ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

దేవరకొండ, నవంబర్ 20, (ప్రజా జ్యోతి) :



దేవరకొండ పట్టణంలోని ఆర్ఎస్ఎస్ హనుమాన్ శాఖ స్వయంసేవకులు మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ స్వయంసేవక్ కుటుంబానికి అండగా నిలిచి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.వివరాల్లోకి వెళితే.. దేవరకొండ ఆర్ఎస్ఎస్ హనుమాన్ శాఖ స్వయంసేవక్‌గా పనిచేస్తున్న చిలుకూరి వర్షిత్ అనుకోని ప్రమాదవశాత్తు కిందపడటంతో చేయి విరిగింది. ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ పట్టణ ఆర్ఎస్ఎస్ సేవా విభాగం స్వయంసేవకులు నగర సేవా ప్రముఖ్ రసమ్ముల నాగయ్య ఆధ్వర్యంలో వర్షిత్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్థిక ఇబ్బందులను గుర్తించి, మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తమకు అండగా నిలిచి నిత్యావసర సరుకులు అందించిన ఆర్ఎస్ఎస్ శాఖ స్వయంసేవకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఎస్ఎస్ శాఖలు సేవా కార్యక్రమాలతో పాటు పెద్దలు, పిల్లల్లో క్రమశిక్షణ, దేశభక్తి, జ్ఞానాన్ని పెంపొందించేలా కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తాడిశెట్టి సుదర్శన్, గౌరోజు బ్రహ్మచారి, గందగిరి తిరందాసు జగదీశ్వర్, చిలుకూరి రఘు రామాచారి, జెట్టి శంకర్, ఆరువ కృష్ణయ్య, మారం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం

మునగాల నవంబర్20(ప్రజా జ్యోతి):



పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా సీతానగరం గ్రామంలో ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల ఇళ్ల స్థలాల్లో గ్రామ సర్పంచ్ బాదావత్ వీరయ్య ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు నిర్మించుకోవాలనే ఆశతో ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో తోడ్పాటునందించనుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.గ్రామంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తామని గ్రామ సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగరత్నం, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవిత సూర్యాపేట జిల్లా డీసీసీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు సతీష్, పడిశాల నాగరాజు, లెక్కల సుధాకర్, పిడిఎస్ జిల్లా అధ్యక్షులు పుల్లూరు సింహాద్రి, పడిశాల పరశురాములు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

డీసీసీ అధ్యక్షుడు పున్నకైలాష్ బహిరంగ క్షమాపణ చెప్పాలి:

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్





నకిరేకల్ నల్లగొండ జిల్లా ప్రతినిధి :నవంబర్ 20 (ప్రజా జ్యోతి)

నకిరేకల్: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయన వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు.శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ స్వగృహంలో నిర్వహించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేసే నైతిక హక్కు పున్న కైలాష్‌కు లేదన్నారు. పదవుల కోసం కోమటిరెడ్డి సోదరులపై విమర్శలు చేయడం తగదని, వారి రాజకీయ ప్రస్థానాన్ని, ప్రజాసేవను తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు పలికారు.కోమటిరెడ్డి సోదరులు నల్గొండ జిల్లాలో ప్రత్యేక గుర్తింపు కలిగిన నాయకులని, వారి సేవలను జిల్లా ప్రజలు గుర్తిస్తారని పేర్కొన్నారు. పార్టీ క్రమశిక్షణ గురించి మాట్లాడే ముందు డీసీసీ అధ్యక్షుడు తన కార్యక్రమాల్లో పార్టీ ప్రోటోకాల్‌ను పాటిస్తున్నారా? కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫొటోను కార్యక్రమాల్లో ఏర్పాటు చేస్తున్నారా? అని ప్రశ్నించారు.డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పున్న కైలాష్ క్షేత్రస్థాయిలో ఎంతవరకు పర్యటించారని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను ఎంతవరకు కలిశారని నిలదీశారు. కేవలం పది మందితో జిల్లా కేంద్రంలో ప్రెస్‌మీట్లు నిర్వహించినంత మాత్రాన పార్టీ బలోపేతం కాదని, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగినప్పుడే పార్టీకి బలం చేకూరుతుందని సూచించారు.డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగేందుకు పున్న కైలాష్‌కు నైతిక అర్హత లేదని, తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని దైద రవీందర్ డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి సోదరులపై వ్యక్తిగత విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఛత్రపతి, బొల్లెపల్లి సర్పంచ్ వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, ఆరేగూడెం సర్పంచ్ నాగంపల్లి శ్యామ్, అన్నారం సర్పంచ్ సైదులు, ముక్కామల శేఖర్, మాజీ డీసీసీ కార్యదర్శి కోట పుల్లయ్య, మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి మాద లింగస్వామి గౌడ్, కట్టంగూరు మాజీ పట్టణ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, రంగు వీరయ్య, వెంకటేష్, చీకటి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీను, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోస్, చెరుకు సైదులు, చెరుకు యాదయ్య, నాగరాజు, నవీన్, యాకోబు, చారి తదితరులు పాల్గొన్నారు.

స్థాయికి మించి విమర్శలు చేయడం తగదు

మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి తాటిపాముల శేఖర్ గౌడ్

రామన్నపేట, నవంబర్ 20 (ప్రజా జ్యోతి)

జిల్లాతో పాటు రాష్ట్రస్థాయి సమస్యలపై పార్లమెంట్ లో గళం విప్పుతూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గురించి బీఆర్ఎస్ నాయకులు స్థాయికి మించి ఆరోపణలు చేయడం తగదని డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాటిపాముల శేఖర్ గౌడ్ తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ ఒక మునుగోడుకే పరిమితం కాదనే విషయం గుర్తుపెట్టుకోవాలని తెలిపారు.ఎంపీ స్థాయి నాయకులను విమర్శిస్తే పెద్ద లీడర్లు అవుతామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు.ఎంపీ గురించి మరోసారి చౌకబారు ప్రకటనలు చేస్తే తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు.



ఆత్మీయ పలకరింపుల మధ్య యెర్నేని వెంకటరత్నం బాబు జన్మదిన వేడుకలు

పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

కోదాడ టౌన్,నవంబర్ 20 (ప్రజా జ్యోతి)



కోదాడ యెర్నేని వెంకటరత్నం బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు పలువురు ప్రముఖులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఆత్మీయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎర్ర సుధాకర్, వేజెండ్ల శివ నాగు, బండి శ్రీనివాస్ గౌడ్, జూలూరి బసవయ్య తదితరులు మర్యాదపూర్వకంగా యెర్నేని వెంకటరత్నం బాబు ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనతో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సమాజంలో మరింత గుర్తింపు పొందుతూ, చేపట్టే ప్రతి పనిలో విజయాలు సాధించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.జన్మదినం అనేది జీవితంలో మరో కొత్త అధ్యాయానికి నాంది అని, ప్రతి సంవత్సరం మరిన్ని అనుభవాలు, మరిన్ని విజయాలను అందిస్తూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వారితో యెర్నేని వెంకటరత్నం బాబు ఆత్మీయంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎర్ర సుధాకర్, వేజెండ్ల శివ నాగు, బండి శ్రీనివాస్ గౌడ్, జూలూరి బసవయ్య తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

– ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించిన ప్రజాప్రతినిధులు

నీటి ప్రతి బొట్టును ఒడిసిపట్టుకోవాలి

-- రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

శాలిగౌరారం మండలానికి కొత్తగా 1,016 చేయూత పింఛన్లు మంజూరు

నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20, (ప్రజా జ్యోతి)

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజలకు మంచి చేయాలనే చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. శుక్రవారం నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలోని జీబీఎం ఫంక్షన్ హాల్‌లో ఎల్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ప్రతి నీటి బొట్టును సంరక్షించుకోవాలని సూచించారు. వీబీజీ రామ్‌జీ పథకం కింద ఎక్కువ సంఖ్యలో పనులు చేపట్టాలని, ముఖ్యంగా వాననీటి సంరక్షణ పనులు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రైతులు పంట మార్పిడిలో భాగంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని, వరి పంటకు అధికంగా నీరు అవసరమవుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా గురువారం ముఖ్యమంత్రి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. అర్హులైన వారికి చేయూత పింఛన్లను చిత్తశుద్ధితో పంపిణీ చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజలకు ఆశించిన స్థాయిలో ప్రయోజనం చేకూర్చలేకపోయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ, ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.







నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి: జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నీరు అత్యంత విలువైన వనరని, దానిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రైతులు ఆరుతడి పంటలు, తక్కువ నీరు అవసరమయ్యే పంటలు, స్వల్పకాలంలో చేతికి వచ్చే పంటలను సాగు చేయాలని కోరారు. రబీ సీజన్‌లో వరి సాగును నివారించేలా రైతులకు సహకారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీబీజీ రామ్‌జీ పథకం కింద వాననీటి సంరక్షణ పనులు చేపట్టడం ద్వారా వచ్చే వానాకాలంలో కురిసే వర్షపు నీటిని నిల్వ చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. శాలిగౌరారం మండలానికి చేయూత పింఛన్ల పథకం కింద కొత్తగా 1,016 పింఛన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. నూతన పింఛన్ల మొత్తాలు నవంబర్ 26 నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి గురువారం ప్రారంభించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ప్రభుత్వం రూ. 5 లక్షల జీవిత బీమా అందజేస్తుందని వివరించారు. జిల్లాలోని అన్ని కుటుంబాలు ఈ పథకానికి అర్హత కలిగి ఉన్నాయని, రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉంటే సరిపోతుందని తెలిపారు. అర్హులైన కుటుంబాలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు సమయంలో కుటుంబంలో సంపాదించే వ్యక్తి, నామినీ, మొబైల్ నంబర్ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని కోరారు. ఈ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే మందుల సామేల్‌తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ, ఎల్‌నినో వంటి పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, రైతులు తమ పొలాల్లో ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. బతుకమ్మ చీరల పంపిణీతో పాటు విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను పెంచిందని పేర్కొన్నారు. గురువారం ముఖ్యమంత్రి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. చేయూత పింఛన్ల కింద అర్హులైన లబ్ధిదారులకు నెలకు రూ. 2,016 అందిస్తున్నట్లు చెప్పారు. వీబీజీ రామ్‌జీ పథకం కింద వీలైనన్ని ఎక్కువ పనులు చేపట్టి గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించాలని అధికారులకు సూచించారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. లబ్ధిదారులకు చెక్కుల పంపిణీఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎమ్మెల్యే మందుల సామేల్ తదితరులు లబ్ధిదారులకు చేయూత పింఛన్లు, కల్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల తలెత్తే పరిస్థితులు, ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సాంస్కృతిక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. సదస్సు ముగింపు సందర్భంగా హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరితో నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి నీటి బొట్టును కాపాడుకుంటూ నీటి వనరులను భవిష్యత్ తరాలకు అందించేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.

మానవత్వం చాటుకున్న యువత.. రూ.25 వేల ఆర్థిక సహాయం

శాలిగౌరారం /నల్గొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (ప్రజా జ్యోతి)

శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామంలో యంగ్ స్టార్ యూత్ సభ్యులు మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తమతోటి మిత్రుడు కాల్సాని జ్ఞానేశ్వర్ అకాల మరణంతో విషాదంలో ఉన్న ఆయన కుటుంబానికి అండగా నిలిచారు.జ్ఞానేశ్వర్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని యంగ్ స్టార్ యూత్ సభ్యులు రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ కట్టా వెంకటరెడ్డి, లక్ష్మి దంపతులు రూ.5,000 అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. గ్రామ ప్రజలు సైతం తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి, సేవాభావంతో ముందుకు వచ్చిన యంగ్ స్టార్ యూత్ సభ్యులు, గ్రామ సర్పంచ్ దంపతులు, గ్రామ ప్రజలను పలువురు అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు.





పంట మార్పిడితో సాగు ఖర్చులు తగ్గించుకోవాలి

- కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్





మునగాల నవంబర్20 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో రైతులకు ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్త డా. కిరణ్ మాట్లాడుతూ రైతులు ప్రతి యాసంగి సీజన్‌లో ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో సాగు ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు తక్కువ పెట్టుబడితో లాభదాయకమైన పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. పెసర, మినుము, శనగ, వేరుశనగ వంటి పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను సాగులో భాగం చేసుకోవడం ద్వారా పంటల వైవిధ్యంతో పాటు నేల సారాన్ని కూడా మెరుగుపరచుకోవచ్చని వివరించారు.
రైతులు సాగుకు ముందుగా భూసార పరీక్షలు చేయించుకొని నేలలో ఉన్న పోషకాల ఆధారంగా ఎరువులను సమతుల్యంగా వినియోగించాలని సూచించారు. పంటలలో సేంద్రియ ఎరువులు, జీవ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలపడం ద్వారా నేలలో సేంద్రియ కర్బన శాతాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. పంటలలో తెగుళ్లు, పురుగుల నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. రాజు మాట్లాడుతూ రైతులు యాసంగి సాగు ప్రణాళికను నీటి లభ్యత, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రూపొందించుకోవాలని తెలిపారు. వరి సాగు చేసే రైతులు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, నీటి వనరులు పరిమితంగా ఉన్న రైతులు ఆరుతడి పంటల సాగుకు మొగ్గు చూపాలని సూచించారు. పంట మార్పిడి విధానాలను అవలంబించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. అవసరమైన పంటల విత్తనాలు ప్రైవేటు విత్తన దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయని, రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని సాగుకు సిద్ధం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డా. కిరణ్, మండల వ్యవసాయ అధికారి బి. రాజు, గ్రామ సర్పంచ్ కొలిశెట్టి రంబాయమ్మ బుచ్చి పాపయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి సునీత, సుమన్, లింగయ్య, ఉపేందర్ రావు, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లోనే చిన్నారులకు విద్యాబీజాలు

ఆటపాటలతో అక్షరాభ్యాసం.. అనుభవాలతో ప్రాథమిక విద్యాబోధన

కోదాడ రూరల్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):

చిన్నారులకు బాల్యదశ నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించేందుకు అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య, సీడీపీఓ వెంకట సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో నిర్వహించిన అంగన్వాడీ పూర్వ ప్రాథమిక విద్య, అక్షరాభ్యాస కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణంలో పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటలు, పాటలు, వివిధ రకాల బోధనా పద్ధతులతో పాటు అనుభవాల ద్వారా పిల్లలకు విద్యను నేర్పించడం అంగన్వాడీ కేంద్రాల ప్రత్యేకత అని పేర్కొన్నారు.మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్నతనంలోనే విద్యపై ఆసక్తి పెంపొందించడంతో పాటు అక్షరజ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెందేందుకు పూర్వ ప్రాథమిక విద్య ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. చిన్నారుల భవిష్యత్తుకు పటిష్టమైన పునాది వేయడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి తల్లిదండ్రి అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇంద్ర వీణ, పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు సునీత, మంగమ్మ, అలివేలు మంగ, ఆయా బొందమ్మ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.





నాయకులూ... ఇకనైనా మారండి..!

స్వలాభం మాని ప్రజాక్షేమం కోసం పనిచేయండి

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, నవంబర్ 20,(ప్రజాజ్యోతి):

స్వలాభం మాని... ప్రజల అభివృద్ధి, క్షేమం కోసం నాయకులు పనిచేయాలని, ఇకనైనా తమ వైఖరి మార్చుకోవాలంటూ హితవు పలికారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). శుక్రవారం వీర్లపాలెం శివారులో ప్రతిపాదిత సోహం ఆగ్రో ఇండస్ట్రీస్ ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. దామరచర్ల మండలంలో గతంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు సందర్భంగా జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో గత పాలకులు,నాయకులు ప్రజలను అనేక వాగ్దానాలతో నమ్మించి మాట తప్పరన్నారు. ముఖ్యంగా ప్రతిష్టాత్మక ప్రాజెక్టు యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు సందర్భంగా ఉద్యోగాల కల్పన, పరిహారంలో ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టిన నాయకులు ఆ తర్వాత ముఖం చాటేయటంతో ఈ ప్రాంత ప్రజలు పూర్తిగా అన్యాయమయ్యారన్నారు. తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల సహకారంతో తాను ముందుండి మరోసారి ప్రజాభిప్రాయ సేకరణను పూర్తి చేసి, ప్రాజెక్టుకు అదనపునిధులు కేటాయించి వైటిపిఎస్ లో విజయవంతంగా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడంతోపాటు, స్థానికులకు దాదాపు 450 ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. పరిసర గ్రామాల ప్రజలకు గత నాయకులు ఇంటికో ఉద్యోగం ఇస్తామని నమ్మబలికినట్టు ఇప్పటికీ ప్రజలు తన కార్యాలయం చుట్టూ తిరుగుతూ వాపోతున్నారని, కానీ మాటలు చెప్పిన నాయకులు పార్టీలు మారుతూ అసలు ఆ సమయంలో ఏం వాగ్దానాలు ఇచ్చారో,



వాటిని నెరవేర్చు ఎందుకు ముందుకు రావడం లేదో అర్థం కాని పరిస్థితి నెలకొంది అన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజలకు మేలు చేసేందుకు, వారికి ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు పార్టీలకతీతంగా నాయకులందరూ కలిసి వస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు మిగిలిన పరిహారాన్ని అందించేందుకు తాను కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. అన్ని పరిశ్రమల వద్దకు వెళ్లి యజమాన్యాలను నిలదీసి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించేందుకు ప్రతి నాయకుడు ముందుకు రావాలని కోరారు. అనేకమంది నాయకులు తమ సంపాదన,తమ వారికి ఉద్యోగాలు తీసుకొని ప్రజలకు అన్యాయం చేశారని చురకలంటించారు. ఇకనైనా సొంత లాభం మానుకొని ప్రజల కోసం నిజమైన నాయకుడిగా పనిచేయాలని కోరారు.

డిసెంబర్ 14న ఢిల్లీలో జరిగే బీసీ జనభేరి సభ గోడ పత్రికలఆవిష్కరణ

మిర్యాలగూడ, నవంబర్ 20,(ప్రజాజ్యోతి):

జనవరి 10వ తేదీ నుండి దేశవ్యాప్తంగా చేపట్టనున్న జాతి జనగణనలో ఓబీసీ కాలమ్ పెట్టాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 14న, ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో బీసీల జనభేరి సభను నిర్వహిస్తున్నామని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.జనభేరికి సంబంధించిన గోడ పత్రికలను శుక్రవారం స్థానిక ఎన్ఎస్పీ అతిథి గృహంలో స్థానిక బీసీ నేతలతో కలిసి ఆవిష్కరించిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీ కులాల లెక్కలు తీయకుండా బీసీల హక్కులను కాలరాస్తుందని, ఓబీసీ ప్రధాని ఉన్న ఓబీసీలకు న్యాయం జరగడం లేదన్నారు.జాతీయ జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలని గత ఆరు నెలలుగా దేశవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది బీసీలు కేంద్రానికి మొరపెట్టుకుంటున్న కేంద్ర ప్రభుత్వంలో కనీస చలనం రాకపోవడం సిగ్గుచేటన్నారు.ఓబీసీలకు న్యాయం చేయని బిజెపిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని వచ్చే ఎన్నికల్లో రాజకీయంగా బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఓబీసీ కాలం చేర్చి బీసీ కులాల లెక్కలు చట్టబద్ధంగా సేకరించాలనిలేనిపక్షంలో భవిష్యత్తులో బీసీల ఆగ్రహానికి బిజెపి గురిగాక తప్పదని జాజుల హెచ్చరించారు. ఈ కార్యక్రమం బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య,ఉరి బండి శ్రీనివాస్ యాదవ్, బంటు కవిత, ఎస్ జయమ్మ, నక్క నాగరాజ్, ఎస్పీ నాయుడు, బంటు సైదులు, పోలగాని శంకర్, యాదగిరి సైదులు రాములు సంధ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజల వద్దకే పాలన.. గ్రామాల్లో ఎంపీడీవో వెంకటేశ్ క్షేత్రస్థాయి పర్యటన

- పాఠశాలల్లో విద్యార్థులతో ముచ్చట..

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల నివాసాలకు వెళ్లి విచారణ

దేవరకొండ, నవంబర్ 20,(ప్రజా జ్యోతి) :

ప్రజలకు ప్రభుత్వ పాలనను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో చందంపేట మండల ఎంపీడీవో వెంకటేశ్ గాగిల్లాపురం, పెద్దమూల గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, అభివృద్ధి పనులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను పరిశీలించారు.
మొదట గాగిల్లాపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు. పనులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ భీమా పథకంపై అవగాహన కల్పిస్తూ అర్హులైన వారందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, రుచి, వంటకాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సైతం తనిఖీ చేశారు.



ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ

ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొని ప్రస్తుతం అద్దె ఇళ్లలో నివసిస్తున్న మహిళల ఇళ్లకు ఎంపీడీవో స్వయంగా వెళ్లి పరిశీలించారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు, నివాస వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు గ్రామస్తుల నుంచి కూడా వివరాలు సేకరించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు.అనంతరం పెద్దమూల గ్రామంలో పర్యటించి



పాఠశాల నిర్వహణను పరిశీలించారు. అక్కడ కూడా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న అద్దె ఇంటి మహిళ నివాసానికి వెళ్లి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ పర్యటనలో హౌసింగ్ ఏఈ సురేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శేఖర్, గాగిల్లాపురం సర్పంచ్ గుద్దేటి నాగార్జున, పెద్దమూల సర్పంచ్ చేపూరి సరస్వతి కొండల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

- అర్హులైన లబ్ధిదారులకు బాండ్ పత్రాల పంపిణీ

- హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా,నవంబర్ 20 (ప్రజాజ్యోతి):

కుటుంబాన్ని పోషించే యజమాని అనుకోని ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.ప్రతి అర్హత కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.శుక్రవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించి, అర్హత పొందిన లబ్ధిదారులకు బాండ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.కుటుంబ యజమానికి అనుకోని ఆపద ఎదురైనప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం లక్ష్యమని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంలో మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హాలియా మున్సిపాలిటీలోని 12 వార్డులకు సంబంధించి నాలుగు ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. 1, 2, 9వ వార్డుల వారికి హాలియా గ్రంథాలయంలో, 3, 4, 5వ వార్డుల వారికి రైతు వేదికలో, 6, 7, 8వ వార్డుల వారికి వి.బి.నగర్‌లోని బహదూర్ షా ఆస్పత్రి సమీపంలో, 10, 11, 12వ వార్డుల వారికి అనుముల ప్రాథమిక పాఠశాలలో శిబిరాలను ఏర్పాటు చేసి సేవలందించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల ఏసురాజు,దేపావత్ ప్రసాద్ నాయక్,కౌన్సిలర్ల సలహాదారులు నకిరేకంటి సైదులు,చిట్టిప్రోలు కరుణాసాగర్,మజహర్ మొహినుద్దీన్,పిల్లి ఆంజనేయులు,కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రషీద్, కొమ్మనబోయిన శేఖర్,వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికురాలిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- దాడికి పాల్పడిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి:

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య

దేవరకొండ, నవంబర్ 20, (ప్రజా జ్యోతి) :

నల్లగొండ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి చేయడంతో పాటు, కులం పేరుతో దుర్భాషలాడిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికులపై ఇలాంటి దాడులు జరగడం తీవ్రంగా ఖండించదగిన విషయమని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య కార్మికులకు తగిన భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వాడపల్లి యాదగిరి, మున్సిపల్ కార్మికులు పొట్ట తారమ్మ, పొట్ట ముత్తమ్మ, అంకురి విజయ, వసుకుల వెంకటమ్మ, అంకురి మల్లమ్మ, చిత్రం మల్లమ్మ, సురేష్, అంకురి శ్రీకాంత్, అంకురి భిక్షపతి, ప్రశాంత్, అంకురి రాంబాబు, ఏసోబు, సందగళ్ల లక్ష్మయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా

- అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా వర్తింపజేయడమే ప్రభుత్వ లక్ష్యం

- మున్సిపల్ చైర్ పర్సన్ పావని



చౌటుప్పల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పట్టణంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి చేరువ చేస్తామన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు శివాజీనగర్‌లో వైస్ చైర్మన్ గోశిక వినయ్‌కుమార్‌తో కలిసి ఆమె పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని అర్హులైన కుటుంబాలన్నింటినీ పథకంలో నమోదు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీలు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి వార్డులో అర్హులైన కుటుంబాలను గుర్తించి బీమా నమోదు పూర్తి చేయాలన్నారు.మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ గోశిక వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజల ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అర్హులు రేషన్‌కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులతో సంబంధిత వార్డు ఇన్‌చార్జిని సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు అనంతరం ఇచ్చే ఐడీ నంబర్‌ను భద్రపరచుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



జిల్లా సాధన కోసం ఉద్యమ కార్యాచరణ కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ, నవంబర్ 20,(ప్రజాజ్యోతి):

ప్రత్యేక మిర్యాలగూడ జిల్లా సాధన ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు గాను. ఉద్యమ కార్యాచరణ కమిటీ ప్రకటిస్తున్నట్లు నిర్వహణ కమిటీ నేత మాలోతు దశరథ్ నాయక్ తెలిపారు. శుక్రవారం విలేఖర్లతో మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు అకాంక్ష ప్రజల్లో బాగా ఉన్నదని తెలిపారు.ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలసిన బాధ్యత పాలకులపై ఉన్నదని తెలిపారు.ఇంకా ఉద్యమంలో పనిచేయాలని ఆసక్తి ఉన్నవారు తమను సంప్రదించాలని కోరారు.నాగార్జున సాగర్, హుజూర్ నగర్ నియోజకవర్గాల నేతలను కూడా సంప్రదిస్తామని చెప్పారు.అక్కడ నుండి ఉద్యమంలో పాల్గొనాలని అనుకునే వారు,ఆయా నియోజక వర్గాలలో ఉద్యమాన్ని ఉధృతంచేయాలనుకునే వారు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ క్రింద పేర్కొన బడిన కమిటీ సభ్యులు ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తారని చేశారు.జిల్లా సాధన సమితి సమన్వయ కమిటీ వివరాలు కార్యక్రమాల నిర్వహణ – దశరథ్ నాయక్, సమాచార బాధ్యతలు – జయరాజు,జోసెఫ్, మంద శ్రీనివాస్,కార్యక్రమాల అమలు – సర్నాల వెంకయ్య యాదవ్,మంద శ్రీను, జోసెఫ్,బాధ్యతల కేటాయింపు – తిరుమలగిరి అశోక్, మీడియా బాధ్యత –మారం శ్రీనివాస్,కార్యక్రమాల నిర్ధారణ– రాపోలు పరమేష్,మంత్రులు, ఎమ్మెల్యేల అనుమతి – తమ్ముడ బోయిన అర్జున్,ఖాజా హమీదోద్దీన్,వచ్చిన వార్తల సేకరణ–చేగోండి మురళి యాదవ్, ఎండి అస్లాం,విద్యార్థి యువజన సంఘాల బాధ్యతలు– బంటు వెంకటేశ్వర్లు, ఫారుక్,బీసీ సంఘాల సమన్వయం– గుండెబోయిన నాగేశ్వరరావు, ఈశ్వర చారి, మహిమూద్,ఎస్సీ కుల సంఘాల సమన్వయం – నగేష్,మచ్చ ఏడుకొండలు, ఎస్టి సంఘాల సమన్వయం –కొర్ర కృష్ణకాంత్ నాయక్,అందరిసమన్వయం–నూకల వేణుగోపాల్ రెడ్డి,సిపిఎం పార్టీ– మూడవత్ రవి నాయక్, సిపిఐ – బంటు వెంకటేశ్వర్లు, ఎంసీపిఐ– కాశి,బిఆర్ఎస్ –ఎండి షోయబ్,కాంగ్రెస్– వేణుగోపాల్ రెడ్డి,బిజెపి –చిలుకూరి శ్యామ్, నాగరాజు,ఉద్యోగ సంఘాల సమన్వయం –రాపోలు పరమేష్ ,కొర్ర కృష్ణకాంత్ నాయక్,విద్యార్థి సంఘాల సమన్వయం– తిరుమలగిరి అశోక్, అంజి ,సైదా నాయక్, రవీందర్ నాయక్,బీఎస్పీ –దినేష్,ధర్మ సమాజ్ పార్టీ –ఎల్లయ్య,టిడిపి–సత్యం,మాన్య నాయక్,జర్నలిస్టుల సమన్వయం–కలిమేల నాగయ్య, మంద సైదులు, బాలాజీ, మహేష్,ప్రజా ప్రతినిధుల సమన్వయం –బెజ్జం సాయి,ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ–పరంగి రాము,తెలంగాణ జన సమితి –క్రాంతి కుమార్ లు వ్యవహరించనున్నట్లు తెలిపారు.

పాఠశాలలు, హాస్టళ్లలో వర్షపు నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

– జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేయాలి

– ఈ నెల 23లోగా విద్యార్థులకు ధ్రువపత్రాల జారీకి దరఖాస్తులు చేయించాలి:

– జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





నల్గొండ, జిల్లా ప్రతినిధి:నవంబర్ 20:(ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లాలోని పాఠశాలలు, హాస్టళ్లలో వర్షపు నీరు వృథా కాకుండా సంరక్షించేందుకు వీబీజీ రామ్ జీ పథకం కింద నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, టీజీ ఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వీబీజీ రామ్ జీ పథకం కింద పాఠశాలలు, హాస్టళ్లలో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా కమ్యూనిటీ సోక్ పిట్స్, రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను చేపట్టాలని సూచించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా టాయిలెట్ల నిర్మాణాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని విద్యాశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వీబీజీ రామ్ జీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ నిధులు వచ్చే అవకాశం ఉన్నందున పాఠశాలలు, హాస్టళ్లలో అంతర్గత రహదారులు, పాఠశాలలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు.పాఠశాలలు, హాస్టళ్లలో తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టడంతోపాటు అవసరమైన మేరకు నీటిని సరఫరా చేయాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన ప్రహరీ గోడల నిర్మాణం, విద్యుత్ సౌకర్యాల కల్పన, నూతన భవనాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పెండింగ్ పనులను హామ్ పద్ధతిలో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.అలాగే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధార్, కుల, నివాస తదితర ధ్రువపత్రాలు జారీ చేసేందుకు ఈ నెల 23వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డీఈఓ సుశేందర్ రావు, టీజీ ఈడబ్ల్యూఐడీసీ ఈఈ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

700 రోజున ఆమనగంటి తర్నేష్ పుట్టినరోజున అన్నదానం

నార్కట్ పల్లి, నవంబర్ 20(ప్రజా జ్యోతి):

నార్కట్ పల్లి ఆమనగంటి రజిత కుమారుడు ఆమనగంటి తర్నేష్ పుట్టినరోజు సందర్భంగా 100 మందికి నిరుపేదలకు, నిస్సయులకు, బాట సారులకు, మనం స్వచ్ఛంద సంస్థలో 700 రోజున ఈ సంస్థలో 2వ సారి అన్నదానం చేయడం చాలా సంతోషం గా ఉంది అన్నారు,ఆమనగంటి రజిత మాట్లాడుతూ... నేను రోజు వారి కూలి ని, నేను ఆర్థికంగా లేకపోయినా సరే,నా కొడుకుకి 10 మంది దీవెనలు ఉండాలి అని,ఇలా దానం నేర్పడం వల్ల మంచి లక్షణాలు వస్తాయి అని, 10మందికి ఆదర్శం గా నిలుస్తుంది అని ఇంత మంది నిర్భాగ్యులకు ఆకలి అందించడుకు చాలా సంతోషం గా ఉంది అని తెలిపారు. ఈ అన్నదానం 700రోజులకి చేరుకునందుకు దైద నాగరాజు ని అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గుంటూరి ఈశ్వర్ రావ్, దైద నాగరాజు పాల్గొన్నారు.



గాజినగర్‌లో కంకర మిల్లుపై అధికారుల సంయుక్త తనిఖీ

- ఫిర్యాదులు, ఆరోపణలపై క్షేత్రస్థాయిలో పరిశీలన కలెక్టర్‌కు సమగ్ర నివేదిక

కొండమల్లేపల్లి, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):

కొండమల్లేపల్లి మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో మండలంలోని గాజినగర్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 142లోని 10 ఎకరాల భూమిలో నిర్వహిస్తున్న కంకర మిల్లును అధికారులు సంయుక్తంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కంకర మిల్లుకు సంబంధించి అందిన వివిధ ఫిర్యాదులు, ఆరోపణలు, సందేహాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మైనింగ్ అనుమతులు, సంబంధిత రికార్డులు, భూమి విస్తీర్ణం తదితర అంశాలను పరిశీలించి వాస్తవ పరిస్థితులను క్షుణ్ణంగా విశ్లేషించారు.క్షేత్రస్థాయి పరిశీలనతో పాటు సంబంధిత రికార్డుల ఆధారంగా సమగ్ర నివేదికను రూపొందించి తదుపరి చర్యల నిమిత్తం నల్గొండ జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.





ఇందిరమ్మ బీమాతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా..

- ఇందిరమ్మ బీమాను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి..

- అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకంపై అవగాహన కల్పించాలి..

- మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి







నల్లగొండ, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అర్హులైన ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి సూచించారు. శుక్రవారం నగరంలోని 32వ డివిజన్‌లో నిర్వహించిన పథక అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఆర్థికంగా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ఈ పథకం భరోసా కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న ఈ పథకం వివరాలను ప్రజలకు పూర్తిస్థాయిలో తెలియజేయాలని అధికారులకు సూచించారు.అర్హత కలిగిన ప్రతి కుటుంబం పథకం వివరాలను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలోని అన్ని డివిజన్లలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సమాచారం చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రఖ్ అలీ అమీర్, మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు మారగోని నవీన్ గౌడ్, ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, ఇబ్రహీం, సమద్, మహమ్మద్ ఇర్ఫాన్ అహ్మద్, బోయినపల్లి శ్రీనివాస్, ఖలీల్, గోగుల గణేష్, కయ్యం బేగ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా..
అనంతగిరిలో ఇందిరమ్మ బీమాకు శ్రీకారం

o తొలి రోజే 142 మందికి బీమా నమోదు పూర్తి.....

అనంతగిరి, నవంబర్ 20(ప్రజా జ్యోతి)

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, అనుకోని ఆపద సమయంలో అండగా నిలిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' అనంతగిరి మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డీటీ శ్రీధర్, ఎంపీడీవో షేక్ సుష్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీవిద్యతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు ముసుగు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నకరికంటి భద్రమ్మ, ఉపసర్పంచ్ గౌని రామకృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారుల నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుటుంబంలో అనుకోని ఆపద ఎదురైనప్పుడు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఈ బీమా పథకం భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. కుటుంబాల భద్రత, ఆర్థిక స్థిరత్వానికి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం ఎంతో ఉపయోగకరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బీమాలో నమోదు చేసుకోవాలని సూచించారు.పథకం ప్రారంభమైన మొదటి రోజే గ్రామంలో విశేష స్పందన లభించింది. శుక్రవారం ఒక్కరోజే 142 మంది లబ్ధిదారులకు బీమా నమోదు ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి అమానుషం నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

- సీఐటీయూ డిమాండ్

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికురాలిపై జరిగిన దాడిని నిరసిస్తూ శుక్రవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు, పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి మాట్లాడుతూ.. విధుల్లో ఉన్న పారిశుద్ధ్య కార్మికురాలిని కులం పేరుతో దూషిస్తూ, సెంట్రింగ్ కర్రతో దాడి చేయడం దారుణమని ఖండించారు. దాడికి పాల్పడిన నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి మెరుగైన వైద్యం, రక్షణ కల్పించడంతో పాటు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జంగయ్య, శంకర్, బుచ్చమ్మ, శంకరమ్మ, నాగమ్మ, చంద్రకళ, శారద, కృష్ణవేణి, లలిత, పారిజాత తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయంలో ఉద్యోగులేరీ..? వాహనాలు మాత్రం ఉన్నాయీ ..

ఎస్ఎల్బీసీ ఈఈ కార్యాలయ పనితీరుపై ఆరోపణలు..

ఉన్నతాధికారులు స్పందించేనా?

నల్లగొండ, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):

ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాల్సి ఉండగా, ఎస్ఎల్బీసీ ఈఈ కార్యాలయంలో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో ఉద్యోగులు అందుబాటులో ఉండటం లేదని, అయితే వారి వాహనాలు మాత్రం కార్యాలయ ప్రాంగణంలో కనిపిస్తున్నాయని స్థానికంగా చర్చ జరుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సకాలంలో సేవలు అందించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉంది. అలాంటిది విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. కార్యాలయంలో ఉద్యోగుల హాజరు, విధుల నిర్వహణపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని, ఆకస్మిక తనిఖీలు చేపట్టి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.



ఏపీ. లింగోటం గ్రామంలో ఉచిత పశువుల గర్భకోశ చికిత్స శిబిరం

నార్కట్ పల్లి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):

శుక్రవారం ఏపీ. లింగోటం గ్రామంలో పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో మొత్తం 56 పశువులకు గర్భకోశ చికిత్సలు అందించడం జరిగింది., కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన మేలుజాతి దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 33 దూడలకు నట్టల నివారణ మందు త్రాగించడం జరిగినది. ఈశిబిరాన్ని జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డా. జి.వి. రమేష్ సందర్శించి పాడి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం కారణంగా పశువులకు మేత కొరత ఏర్పడే సమస్యను నివారించేందుకు వి బి జి ఆర్ ఏ ఎం జి పథకం కింద జాబ్ కార్డు కలిగిన సన్న, చిన్నకారు రైతులు తమ పశువుల అవసరాల కోసం ఒక ఎకరం విస్తీర్ణంలో పశుగ్రాస పంటలను సాగు చేసుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వేసవిలో పశువులకు తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామంలో వి బి జి ఆర్ ఏ ఎం జి పథకం కింద పశువుల కోసం నీటి తొట్లు నిర్మించుకోవాలని, ఇందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం తగిన చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డా. జి.వి. రమేష్ , గౌరవ సర్పంచ్ శ్రీమతి పనస సరోజ , ఉపసర్పంచ్ శ్రీ కొరివి శంకర్ , మండల పశువైద్యాధికారి డా. భార్గవ సంతోష్, వి ఎల్ వో శ్రీ జష్ణ. యాదయ్య , ఖూూా శ్రీ రియాజుద్దీన్, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీ బండ సాయి , గోపాలమిత్రులు మరియు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.



జీవిత బీమా.. పేదలకు భద్రత: - జిల్లా కలెక్టర్

నూతనకల్ .నవంబర్ 20 (ప్రజా జ్యోతి):

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ జీవిత బీమా రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి భద్రతగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.. శుక్రవారం మండల పరిదిలోని దిర్శనపల్లి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ పథకంతో రూ. 5 లక్షల బీమా వర్తిస్తోందని తెలిపారు.. ఆధార్ కార్డులోని వయసు ఆధారంగా 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు గల వారు ఈ పథకానికి అర్హులు కోరారు.. ప్రతీ కుటుంబంలో ఒక వ్యక్తి పేరు మీద బీమాతోపాటు నామినీని ఎంపిక చేసుకోవాలని సూచించారు.. గ్రామంలో ఆహార భద్రత కార్డుల ప్రకారం 366 మందికి ఈ పథకం వర్తిస్తోందని తెలిపారు.. పంచాయతీ కార్యదర్శి వద్ద ఐదు రోజులలో నమోదు చేసుకోవాలని సూచించారు.. అనంతరం గ్రామంలో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.. గ్రామంలోని పిల్లలమర్రి మల్లయ్య సాగుచేసిన జామ పామాయిల్, మునగ మిర్చి పంటల సాగుతో పాటు కోళ్ల పెంపకమును పరిశీలించి రైతును అభినందించారు కలెక్టర్. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, స్థానిక సర్పంచ్ పాండవుల లింగన్న, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎంపీవో హరిసింగ్, మండల స్థాయి అధికారులు, కార్యదర్శి, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు..





హత్య కేసులో డబుల్ లైఫ్..

- సీసీ కెమెరాల ఆధారాలతో నేరం రుజువు..

నిందితుడికి రెండు జీవిత ఖైదులు, రూ.10 వేల జరిమానా..

నల్లగొండ జిల్లా పోలీస్ సమగ్ర దర్యాప్తు..

ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం సంచలన తీర్పు..

నల్లగొండ, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):

హత్య కేసులో నిందితుడికి రెండు జీవిత ఖైదులు విధిస్తూ నల్లగొండ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. పోలీసుల సమగ్ర దర్యాప్తు, సీసీటీవీ ఫుటేజీ, పటిష్టమైన సాక్ష్యాధారాలతో నేరం రుజువు కావడంతో షేక్ సిరాజ్ అలియాస్ సిల్లు (40)కు రెండు జీవిత ఖైదులతో పాటు రూ.10 వేల జరిమానా విధించింది. 2025 ఆగస్టు 27న నల్లగొండ డీవీకే రోడ్డులోని అన్నపూర్ణ క్యాంటీన్ సమీపంలో నిద్రించే స్థలం విషయంలో చింతకింది రమేష్ (40)తో జరిగిన వివాదంలో సిరాజ్ బండరాయితో దాడి చేసి హత్య చేశాడు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో ఆధారాలు సమర్పించడంతో నేరం రుజువైంది. బీఎన్ఎస్ సెక్షన్ 103(1), ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సెక్షన్ 3(2)(ఱు) కింద ఒక్కో జీవిత ఖైదు, రూ.5 వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. రెండు శిక్షలు ఏకకాలంలో అమలు చేయాలని ఆదేశించారు.ఈ కేసులో



దర్యాప్తు చేసిన డీఎస్పీ కె. శివరాం రెడ్డి, అప్పటి వన్‌టౌన్ సీఐ ఎ. రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ జె. సైదులు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. శోభారాణి, డీసీఆర్బీ సీఐ శ్రీను నాయక్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, లైజన్ అధికారులు నరేందర్, మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

ఆపదలో అండగా ఇందిరమ్మ బీమా

చింతలపాలెం, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు చేరువ చేసే లక్ష్యంతో చింతలపాలెం మండలంలో అధికారులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం కొత్తగూడెం గ్రామంలో ఈ పథకంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆండాలు మాట్లాడుతూ ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం తహసీల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీవో భూపాల్‌రెడ్డి, ఆర్ఐ ఆత్రేయలు పథకానికి సంబంధించిన నిబంధనలు, అర్హతలు, దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించారు. మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన వారికి పూర్తి సమాచారం అందించాలని, ఏ ఒక్కరూ ఈ పథకానికి దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, దొండపాడు, కొత్తగూడెం సర్పంచ్‌లు చెన్నకేశి వెంకయ్య యాదవ్, మాలవత్ శారదా సామ్య నాయక్, ఉపసర్పంచ్ ఆంజనేయులు, సీనియర్ నాయకుడు మోర్తల సీతారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వివిధ గ్రామాల కార్యదర్శులు, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



చనపల్లిలో అయ్యప్ప భక్తి సందడి..

శబరిమలై యాత్రకు 35 మంది స్వాములు....

అనంతగిరి నవంబర్ 20 ప్రజా జ్యోతి

అనంతగిరి మండలం చనపల్లి గ్రామంలో అయ్యప్ప భక్తి సందడి నెలకొంది. గ్రామంలోని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి నివాసంలో అయ్యప్ప స్వాముల పీఠం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పీఠం కార్యక్రమం ముగిసిన అనంతరం గురుస్వామి శోభన్ బాబు ఆధ్వర్యంలో 35 మంది అయ్యప్ప స్వాములు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు శబరిమలై యాత్రకు బయలుదేరారు.ఇరుముడులు ధరించి, అయ్యప్ప నామస్మరణతో, 'స్వామియే శరణం అయ్యప్ప' శరణుఘోష మధ్య స్వాములు యాత్రకు పయనమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములకు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఘనంగా వీడ్కోలు పలికి, వారి యాత్ర సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.



ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి

నూతనకల్. నవంబర్ 20 (ప్రజా జ్యోతి):

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని వారు అన్నారు ఇందిరమ్మ బీమా పథకం 18 నుంచి 59 ఏళ్ల కుటుంబ పెద్దలకు బీమా ఆధార్ ఆధారంగా నమోదును నామినిగా కుటుంబ సభ్యులను ఎంపిక చేసుకునే అవకాశం ఉందని కుటుంబ పెద్ద మరణిస్తే 5 లక్షల బీమా ఆర్థిక సహాయం అందజేసే ఈ పథకం సిద్ధిపేటలో ప్రారంభించడం శుభ పరిణామం అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పేదల వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ అండ

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):

మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి గ్రామానికి చెందిన చిలువేరు లక్ష్మణ్‌కు మంజూరైన రూ.36 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మూడో వార్డు కౌన్సిలర్ రావుల జంగయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, డైరెక్టర్ రావుల అనిల్, సుర్వి భూషణ్, నారి కిష్టయ్యలు కలిసి అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రావుల జంగయ్య మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.



ఇ ఎస్ ఐ ఆసుపత్రి మూత.. ఇక్కట్లు పాలవుతున్న ఉద్యోగులు,కార్మికులు

మిర్యాలగూడ,నవంబర్ 20, (ప్రజాజ్యోతి):

మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలోని ఇఎస్ఐ డిస్పెన్సరీ (ఆసుపత్రి) అద్దె చెల్లించని కారణంగా నాలుగు రోజులుగా మూసి ఉండటంతో వ్యాధుల బారిన పడ్డ ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ వ్యాప్తంగా ఉన్న సిమెంట్, రసాయన, బియ్యం పరిశ్రమలలో సుమారు 30,000 మంది కార్మికులు డిస్పెన్సరీలో కార్డుదారులుగా ఉన్నారు. డిస్పెన్సరీకి రోజు సుమారు 2000 మంది వరకు ఔట్ పేషెంట్ వస్తుంటారు. అద్దెభవనంలో ఉన్న డిస్పెన్సరీకి గత రెండేళ్ల నుండి అద్దె సుమారు 17లక్షలు భవన యజమానికి చెల్లిస్థామంటూ కాలయాపన జరుగుతుంది.దీంతో భవన యజమాని అద్దె అడగడం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తాళం వేస్తూ కాలయాపన జరుగుతుంది. దీంతో ప్రతి రోజు వచ్చే రోగులకు ఇబ్బందులేదురవుతున్నాయి. ఇలా ఎన్నాళ్ళు అని రోగులు ప్రశ్నిస్తున్నారు. ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని ఇఎస్ఐ కార్డుదారులు కోరుతున్నారు.



నెమ్మాది బిక్షంకు మాజీమంత్రి జగదీష్ రెడ్డి పరామర్శ

పెన్ పహాడ్ నవంబర్ 20(ప్రజా జ్యోతి):

అనారోగ్యంతో హైదరాబాదులోని మలక్ పేట యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెన్ పహాడ్ మాజీఎంపీపీ నెమ్మాది భిక్షంను శుక్రవారం మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్యపరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని కోరారు. అనంతరం నెమ్మాది భిక్షం సతీమణిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు ఆయన వెంట ఒంటెద్దు నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, నెమ్మాది కృష్ణ, శాంసన్ ఉన్నారు.



అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భరోసా

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంతో ఆర్థిక భద్రత- సూర్యనాయక్ తండాలో పథకాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ హరి సింగ్

చివ్వెంల నవంబర్ 20(ప్రజాజ్యోతి):

అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని అదనపు కలెక్టర్ బి.హరి సింగ్ తెలిపారు.శుక్రవారం చివ్వెంల మండలం సూర్యనాయక్ తండాలో ఆయన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఈ బీమా పథకం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామీణ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పథకానికి అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి,ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయోజనాలు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ కుమారి, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో సంతోష్, ఎంపీవో దయాకర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





ఐ కె జె బి పి పథకానికి దరఖాస్తు చేసుకుని భీమ లబ్ధి పొందాలి - ఎంపీడీవో శేషగిరి శర్మ

మిర్యాలగూడ,నవంబర్ 20, (ప్రజాజ్యోతి):

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం (ఐకెజెబిపి)కింద ప్రజలు దరఖాస్తు చేసుకుని భీమా లబ్ధి పొందాలని ఎంపిడిఓ ఎంశేషగిరిశర్మ కోరారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన భీమా ప్రచార పోస్టర్లనుఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని, లబ్దదారులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే కుటుంబానికి భీమా సొమ్ము 5లక్షల రూపాయలు వస్తాయని ఆయన అన్నారు. భీమా పథకం నమోదు ప్రతిగ్రామ పంచాయతీలో కార్యదర్శి నిర్వహిస్తారని ఆయన తెలిపారు. లబ్దిదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జీరాక్స్, ఫోటో కార్యదర్శికి సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండల ప్రత్యేక అధికారి, పశుసంవర్ధక శాఖ ఎడి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, సూపరింటెండెంట్ పీ.కరుణాకర్ రావు, మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్, ఎస్ఏ పాషా, క్రాంతి, మణిలు పాల్గొన్నారు.



క్షయ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు

చింతలపాలెం, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):

క్షయ వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అడ్లూరు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో ఐ.ఆండాళ్ల అధ్యక్షతన, టీబీ నోడల్ పర్సన్, హెల్త్ సూపర్వైజర్ సీహెచ్. రాజ్‌కుమార్ పర్యవేక్షణలో క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించి పరీక్షల నిమిత్తం 18 మంది నుంచి నమూనాలను సేకరించారు. సేకరించిన నమూనాలను మేళ్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ టెక్నీషియన్‌కు పంపించారు. అక్కడి నుంచి సూర్యాపేటలోని టీ హబ్‌కు తరలించి పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల్లో టీబీ పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందించి, వ్యాధి నుంచి కోలుకునేలా వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సీహెచ్. అఖిల, ఏఎన్ఎం కే. స్వరూప, ఆశా కార్యకర్తలు మల్లేశ్వరి, నాగజ్యోతి, సలోమి, తేజస్విని, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట మీదుగానే బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలి

- రేపటి వంటా--వార్పు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతున్నాయి.- పంతంగి వీరస్వామి గౌడ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 20(ప్రజా జ్యోతి):

సూర్యాపేట మీదుగా జాతీయ రహదారి-65కి సమాంతరంగా బుల్లెట్ రైలు,నూతన రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం (నవంబర్ 21) నిర్వహించనున్న వంటా--వార్పు కార్యక్రమానికి జిల్లా ప్రజలందరూ సహకరించాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ పిలుపునిచ్చారు.శుక్రవారం సూర్యాపేట జనగాం క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 100 రోజులుగా బుల్లెట్ రైలు,రైల్వే కారిడార్ సాధన కోసం వివిధ రూపాల్లో ఉద్యమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించి నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వాల నుంచి స్పష్టమైన హామీ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు బాధ్యతను నెట్టుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రాంత ప్రయోజనాలను విస్మరించి,ఆంధ్రప్రదేశ్ అవసరాలకు అనుగుణంగా రైల్వే అలైన్‌మెంట్‌ను మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.సూర్యాపేటను పక్కనపెట్టి మరో మార్గంలో రైల్వే లైన్‌ను తీసుకెళ్లాలని చూస్తే జిల్లా ప్రజలు సహించరని హెచ్చరించారు.మొదటి,రెండో సర్వేల ప్రకారమే జాతీయ రహదారి-65కి సమాంతరంగా సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నెల 21న సూర్యాపేట పట్టణంలో తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార



అసోసియేషన్, బుల్లెట్ రైలు మరియు రైల్వే కారిడార్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో శాంతియుతంగా వంటా--వార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ ఉద్యమం ఏ ఒక్క కులానికో,రాజకీయ పార్టీకో పరిమితం కాదని,ఇది సూర్యాపేట జిల్లా ప్రజలందరి భవిష్యత్తుకు సంబంధించిన పోరాటమని స్పష్టం చేశారు.అన్ని కుల సంఘాలు,ప్రజా సంఘాలు,కార్మిక సంఘాలు, రైతులు,వ్యాపారులు, విద్యార్థులు,యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.రైల్వే కారిడార్ ఏర్పాటు ద్వారా జిల్లా పారిశ్రామికంగా,వాణిజ్యపరంగా అభివృద్ధి చెందడంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని,రైతులకు తమ పంట ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.హైదరాబాద్--విజయవాడ మధ్య ప్రయాణం సులభతరమై సూర్యాపేట ప్రధాన వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సూర్యాపేట మీదుగానే బుల్లెట్ రైలు, రైల్వే



కారిడార్ ఏర్పాటు చేస్తామని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.శాంతియుతంగా నిర్వహించే వంటా--వార్పు కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు సహకరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శులు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, అమరవాది శ్రావణ్, పర్వతం వెంకటేశ్వర్లు చారి, ఖమ్మం పార్టీ అంజయ్య గౌడ్, జిల్లా గౌరవ సలహాదారు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, బానోతు జానీ నాయక్, పల్ల గోపాల్ రెడ్డి, అయితే గాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, రాపర్తి జానయ్య గౌడ్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, పానుగంటి గిరీష్, వెన్న శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఆలేరు నవంబర్ 20 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పెద్ద వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కనీసం నెంబర్ ప్లేట్ లేకుండా రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను గురువారం సాయంత్రం ఆలేరు పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్ కు నెంబర్ ప్లేట్లు లేకపోవడం గమనార్హం. స్థానిక పోలీసులు ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి తాసిల్దార్ ఆంజనేయులుకు ట్రాక్టర్ ను అప్పజెప్పారు. ఇసుకను అక్రమంగా రవాణా చేయవద్దని ఎస్సిహెచ్ఓ ఉదయ్ కిరణ్ అన్నారు.



పెళ్లి వేడుకలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

రామన్నపేట నవంబర్ 20 (ప్రజా జ్యోతి)

రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన జల్లెల్ల మత్స్యగిరి వివాహం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వివిఆర్ గార్డెన్ లో జరిగింది.



ఈ వివాహానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, నాయకులు ఆవుల నరేందర్, జెట్టి శివప్రసాద్, మోటి నరేష్, ఆవుల శ్రీధర్, చిన్నపాక రమేష్, నల్ల సైదులు, సుర్వి రమేష్, కొండగడప చింటూ, జడల శాంతి, ఎర్రబోయిన వెంకటేష్, ముత్యాల నవీన్, ఈ వివాహానికి హాజరైన టిఆర్ఎస్ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు .

ఎకరంన్నరలో సమీకృత వ్యవసాయం బహుళ ఆదాయ మార్గాలతో ఆదర్శ రైతుగా మల్లయ్య

- వినూత్న సాగు పద్ధతులను పరిశీలించిన

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (ప్రజా జ్యోతి):


తక్కువ భూమిలోనూ ప్రణాళికాబద్ధంగా వ్యవసాయం చేస్తూ బహుళ ఆదాయ మార్గాలను సృష్టించుకోవచ్చని నిరూపిస్తున్నారు నూతనకల్ మండలం చిన్ననేమిల గ్రామానికి చెందిన రైతు పిల్లలమర్రి మల్లయ్య. తనకున్న ఎకరంన్నర భూమిలో సమీకృత వ్యవసాయ విధానాలను అనుసరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. శుక్రవారం మల్లయ్య వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆయన సాగు పద్ధతులను పరిశీలించి అభినందించారు. ఒకే పంటపై ఆధారపడకుండా ఆయిల్‌పామ్ తోటలో అంతర పంటలుగా జామ, మునగ, బంతిపూల సాగుతో పాటు నాటుకోళ్ల పెంపకాన్ని చేపడుతున్న తీరును కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. పరిమిత భూమిలో విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను చేపట్టి ఆదాయ మార్గాలను పెంపొందించుకుంటున్న మల్లయ్యను అభినందించారు. వివిధ పంటల సాగులో పెట్టుబడి, లాభనష్టాలు, మార్కెటింగ్ అవకాశాలపై రైతును అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు, నీటి ఎద్దడి ఎదురయ్యే అవకాశాల నేపథ్యంలో రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా కూరగాయలు, పూలు, ఇతర ఆరుతడి పంటలను సాగుచేసి అధిక ఆదాయం పొందేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న



రాయితీలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. అలాగే వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వం అందించిన బిందు సేద్యం పరికరాల పనితీరును, పొలం చుట్టూ ఏర్పాటు చేసిన సోలార్ ఫెన్సింగ్ వ్యవస్థను పరిశీలించారు. నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ పంటల సాగు చేపడుతున్న విధానాన్ని తెలుసుకున్నారు. ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ ఉద్యోగం రాలేదని నిరుత్సాహపడకుండా వ్యవసాయాన్నే ఉపాధి మార్గంగా ఎంచుకొని, పరిమిత భూమిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ సమీకృత వ్యవసాయం ద్వారా ఆదాయం పెంచుకుంటున్న మల్లయ్య యువతకు, ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. తక్కువ భూమి ఉన్న రైతులు



సైతం విభిన్న పంటలు, అనుబంధ రంగాలను సమన్వయం చేసుకుంటూ సాగు చేస్తే మెరుగైన ఆర్థిక అవకాశాలు పొందవచ్చని తెలిపారు. మల్లయ్య అనుసరిస్తున్న విధానాలను ఇతర రైతులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి తీగల నాగయ్య, తహసీల్దార్ శ్రీనివాసరావు, తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారిణి వి. ప్రమిత, మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి బి. జానయ్య, ఉద్యాన విస్తరణ అధికారి కట్టగూరి రాము తదితరులు పాల్గొన్నారు.



క్రీడల్లో రామన్నపేట జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

రామన్నపేట, నవంబర్ 20 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటస్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు క్రీడారంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో జరిగిన ఎంపిక పోటీల్లో కళాశాలకు చెందిన హెచ్ఈసీ ప్రథమ సంవత్సరం విద్యార్థి గడ్డం సందీప్ హాకీ క్రీడలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అలాగే సీఈసీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని అమూల్య స్పీడ్ హ్యాండ్ బాల్ క్రీడలో ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ చంద్రముఖి జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు రాబోయే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులందరూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ ప్రాంత విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, క్రీడాకారులకు కళాశాల తరపున ఎల్లప్పుడూ పూర్తి ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు.



నాగులపహాడ్ త్రికుటేశ్వర ఆలయంలో భక్తులకు నిరాశేనా?

- ఆలయ నిర్వహణపై గ్రామస్తుల ఆగ్రహం

పెన్ పహాడ్ నవంబర్ 20(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో కార్తీక మాసం వచ్చిందంటే శివాలయాలు భక్తులతో కిటకిటలాడాలి. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోవాలి. కానీ నాగులపహాడ్ గ్రామంలోని చారిత్రక త్రికుటేశ్వర స్వామి ఆలయంలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.కార్తీక మాసం సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు. అయితే ఆలయంలో పూజారి అందుబాటులో లేకపోవడంతో కొందరు భక్తులు స్వామివారిని దర్శించుకోకుండానే నిరాశతో వెనుదిరుగుతున్న పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలు ఆలయ ట్రస్టు ఉందా? ఉంటే సభ్యులు ఏమి చేస్తున్నారు?ఆలయ నిర్వహణ కోసం ట్రస్టు లేదా కమిటీ ఉంటే, కార్తీక మాసం వంటి పవిత్ర సమయంలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత వారిపై లేదా? కార్తీక పౌర్ణమి సమీపిస్తున్నా ప్రత్యేక పూజలు, దీపారాధన, భక్తుల సౌకర్యాల కోసం ఎలాంటి ఏర్పాట్లు కనిపించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఆలయ అభివృద్ధి, నిర్వహణ, నిత్య పూజల విషయంలో బాధ్యత వహించాల్సిన సభ్యులు కనీసం కార్తీక మాసంలోనైనా ఆలయంలో అందుబాటులో ఉండాలని భక్తులు కోరుతున్నారు.



గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకోవాలనే డిమాండ్!

చారిత్రక ప్రాధాన్యత కలిగిన త్రికుటేశ్వర ఆలయం నిర్లక్ష్యానికి గురికాకుండా ఉండాలంటే గ్రామపంచాయతీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఆలయ నిర్వహణపై స్పష్టత తీసుకురావడంతో పాటు, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా బాధ్యతాయుతమైన నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.కార్తీక పౌర్ణమి నాటికైనా పూజారి, ప్రత్యేక పూజలు, దీపారాధన, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా సంబంధిత అధికారులు, ఆలయ నిర్వాహకులు స్పందించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ అంశంపై ఆలయ ట్రస్టు సభ్యులు, సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? లేక చారిత్రక ఆలయం నిర్లక్ష్యపు నీడలోనే కొనసాగుతుందా? అన్నది వేచి చూడాలి.

